



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 99 | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## భారత నూతన ఉపరాష్ట్రపతిగా

# ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్

- ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల ఆధిక్యత
- రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము
- ఆయన అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని ప్రధాని విశ్వాసం
- తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేతగా రాధాకృష్ణన్‌కు గుర్తింపు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో ఆయన ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో దేశ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాధాకృష్ణన్ గెలుపు పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాధాకృష్ణన్ దశాబ్దాల ప్రజా జీవితానుభవం దేశ పురోగతికి దోహదపడుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు.



ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. సీపీ రాధాకృష్ణన్ అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, "సీపీ రాధాకృష్ణన్ తన పదవిని అద్భుతంగా నిర్వహిస్తారు. ఆయనకున్న అపార అనుభవం, నాయకత్వ పటిమ దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి"

- మిగతా 2లో..



## నేపాల్‌లో

# తీవ్ర ఉద్రిక్తతలు...

- ఆర్థిక మంత్రిని వీధుల్లో తరిమి కొట్టిన నిరసనకారులు
- నేపాల్‌లో మంత్రులపై భౌతిక దాడులు
- మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవుబాపై కూడా దాడి
- విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవుబాపైనా చేయిచేసుకున్న ఆందోళనకారులు
- దేశంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఘటనలు

నేపాల్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9

నేపాల్‌లో రాజకీయ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ప్రజల నిరసనలు హింసాత్మకంగా మారి ఏకంగా మంత్రులపై దాడులకు దారితీశాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడేల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నిరసనకారులు ఆయన్ను వీధుల్లో వెంబడించి కొట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనతో దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. మంత్రులపై దాడులకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడేల్ వారికి కనిపించడంతో ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఆయన వీధుల్లో పరుగెడుతుండగా ఆందోళనకారులు

- మిగతా 2లో..

# జీవీఏ ఏ3.57 లక్షల కోట్లు

- జాతీయ వృద్ధి రేటుకన్నా ఎక్కువ
- వృద్ధి అవకాశాల కోసం నిపుణులతో కమిటీ
- జీఎస్డీపీపై సమీక్షలో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9

రాష్ట్రంలో స్థూల విలువ జోడింపు (జివిఏ) 3,57,894 కోట్లకు చేరుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసిక వృద్ధి గణాంకాలను ప్రణాళిక శాఖ సమర్పించగా, దానిపై సమీక్షించారు. ప్రస్తుతం ఎంత వృద్ధి ఉంది, ఇంకా ఎంత సాధించాల్సి ఉందన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జాతీయ వృద్ధి రేటుకన్నా రాష్ట్ర వృద్ధి ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. సుస్థిర ఆర్థిక వ్యవస్థ కోసం వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అందుకు తగ్గ కార్యాచరణ తయారుచేసుకోవాలన్నారు. తొలి త్రైమాసికంలోనే రెండంకెల వృద్ధి సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యం 17.1 శాతాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం, సాధించిన లక్ష్యాలను విశ్లేషించుకుని ముందుకు సాగాలన్నారు. సముద్రతీరంతోపాటు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్న నీటి వనరులను కూడా ఉపయోగించుకోవడం ద్వారా వృద్ధిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటువంటి అనేక రంగాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దీనికోసం నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం



చేయాలని సూచించారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం 17.08 శాతం వృద్ధి ఉందని, దీనిని 25 శాతం వరకు పెంచేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమల్లో 11.91 శాతం రంగాల వారీగా అధ్యయనం చేస్తే పారిశ్రామిక రంగంలో 11.91 శాతం వృద్ధి మోదైనట్లు అధికారులు వివరించారు. సేవా రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం వృద్ధి నమోదుకాగా, జీవిఏలో 10.76 శాతం వృద్ధి నమోదైనట్లు వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పశు పోషణ ఉత్పత్తి విలువ 46,751 కోట్లుతో 6.65 శాతం వృద్ధి నమోదు చేయగా, మత్స్య విభాగంలో 32,110 కోట్లతో 14.52 శాతం, మాంస ఉత్పత్తిలో

- మిగతా 2లో..



## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?..

- కేంద్రమంత్రిని ఆసక్తిగా అడిగిన లోకేశ్!
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- నిత్యం ప్రజలతో మమేకం కావడమేనని బదులిచ్చిన కేంద్రమంత్రి
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

- మిగతా 2లో..



## అప్పుల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతివ్వండి

- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- 105 యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సాయంపై వినతి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసమే స్కూళ్లు అని వెల్లడి
- గత ప్రభుత్వ అధిక వడ్డీ అప్పుల భారంపై కేంద్రానికి వివరణ
- భేటీలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, అధికారులు

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న

2లో

## నేడు కూటమి 'సూపర్ సిక్స్-సూపర్ హిట్'

# విజయోత్సవ సభ

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ
- డ్రోన్లతో నిఘా, ట్రాఫిక్ నియంత్రణకు పక్కా ప్రణాళిక

అనంతపురం- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:

అనంతపురం వేదికగా బుధవారం జరగనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభకు సర్వం సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా



పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఆమె, భద్రతాపరమైన అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దని అధికారులను హెూంమంత్రి అనిత గట్టిగా ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని

- మిగతా 2లో..



## ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఉల్లికి మద్దతు ధర కల్పించాలి
- అన్నదాతలను ఓదార్చిన
- రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

కర్నూల్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:

ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల డిసిసి అధ్యక్షులు, కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎఐ సి సి మెంబర్ జే లక్ష్మీ నరసింహ యాదవ్ కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో ఉల్లి రైతుల పరామర్శ కార్యక్రమంలో షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల కష్టాలు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### భారత నూతన ఉపరాష్ట్రపతిగా

## ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్

(మొదటిపేజీ తరువాయి)

అని పేర్కొన్నారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్, బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్‌డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో ఆయన విజయం సులువైంది. మరోవైపు, ప్రతిపక్షాల అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి ఆశించిన స్థాయిలో ఓట్లు దక్కలేదు. రాధాకృష్ణన్ విజయంపై కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు సోషల్ మీడియా ద్వారా అభినందనల వర్షం కురిపించారు. ఆయన సొంత రాష్ట్రమైన తమిళనాడులో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఈ విజయాన్ని పార్టీ బలానికి నిదర్శనంగా అభివర్ణించారు. రాధాకృష్ణన్ నాయకత్వంలో దేశం నూతన ప్రగతి పథంలో పయనిస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రానున్న రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్తతలు...

(మొదటిపేజీ తరువాయి)

దాడి చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆయన పరుగెడుతుండగా ఎదురుగా వచ్చిన ఒక యువకుడు ఎగిరి తన్నిన దృశ్యం కూడా వీడియోలో కనిపించింది. నిరసనకారుల నుంచి తప్పించుకోవడానికి మంత్రి మళ్లీ లేచి పరుగెత్తారు. ఈ దాడులు ఆర్థిక మంత్రికే పరిమితం కాలేదు. నేపాల్ మాజీ ప్రధానమంత్రి షేర్ బహదూర్ దేవుబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ శాఖ మంత్రి అర్జు రాణా దేవుబాలను కూడా నిరసనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. వీరిపై కూడా ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు.

## అప్పుల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.

## జీవీఏ ఏ3.57 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఎనిమిది శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు చెప్పారు. పరిశ్రమల రంగంలో క్వారీలకు సంబంధించి 10,686 కోట్లతో 43.54 శాతం వృద్ధి, తయారీ రంగంలో 40,515 కోట్లతో 9.93 శాతం, నిర్మాణ రంగంలో 31,550 కోట్లతో 9.57 శాతం వృద్ధి నమోదైనట్లు వివరించారు. సేవా రంగానికి సంబంధించి హోటళ్లు, రవాణా, పర్యాటక విభాగంలో 25,702 కోట్లతో 17.92 శాతం, రియల్ ఎస్టేట్ విభాగంలో 34,324 కోట్లతో 11.70 శాతం వృద్ధి నమోదుకాగా, రాష్ట్రానికి వచ్చిన పర్యాటకుల సంఖ్య 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగినట్లు వివరించారు. విమానయాన ప్రయాణీకులు కూడా 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### నేడు కూటమి 'సూపర్ సిక్స్-సూపర్ హిట్'

## విజయోత్సవ సభ

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. సభకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేదిక నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటు వంటి అంశాలపై కూడా అధికారులకు కీలక సూచనలు చేశారు. బుధవారం మధ్యాహ్నం జరగనున్న ఈ విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర కూటమి పార్టీల ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ప్రముఖుల పర్యటన, భారీ జనసమీకరణ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. "పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర-వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కొవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

# ఏపీలో క్వాంటం టెక్నాలజీ..."పరుగు"

- హ్యాకథాన్స్ నిర్వహణతో స్పష్టమైన అవగాహన
- సైన్స్ అండ్ టెక్నాలజీ విప్లవాలు విద్యతోనే ఆరంభమవుతాయి
- ఇన్నోవేషన్, రీసెర్చ్, టాలెంట్ హబ్ గా.. ఏపీని తీర్చిదిద్దే వ్యూహంతో ముందడుగు
- ఉన్నత విద్యా వ్యవస్థను క్వాంటం టెక్నాలజీ సరిహద్దుకు తీసుకెళ్లడమే లక్ష్యం
- అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్
- 2025 సెమీఫైనల్స్ ని ఉద్దేశించి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి ప్రత్యేక సందేశం



**అమరావతి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యా వ్యవస్థను క్వాంటం టెక్నాలజీతో అనుసంధానం చేయాలన్న లక్ష్యంతో అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్-2025ను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి పేర్కొన్నారు. ఈనెల 10, 11వ తేదీల్లో అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్-2025 సెమీఫైనల్స్ ను రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. విద్యార్థులు క్వాంటం సిస్టమ్స్‌తో అనుసంధానం కావలసిన అవసరం దృష్ట్యా, బూట్ క్యాంప్స్, హ్యాకథాన్స్ ద్వారా అవగాహన మరియు ప్రోత్సాహాన్ని అందిస్తుందని గుర్తు చేశారు.

### సమీప భవిష్యత్తులో క్వాంటం విప్లవం

సమీప భవిష్యత్తులో ఊహించలేనంత వేగంగా జనజీవితంలోకి వంటం టెక్నాలజీ వస్తోందని, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చాలా సంస్థలు అత్యంత భద్రమైన క్వాంటం క్రిప్టోగ్రఫీకి మారుతున్నాయని మధు మూర్తి గారు చెప్పారు. క్వాంటం కంప్యూటర్ల టెక్నాలజీ.. బ్యాంకులు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య.. ఇలా వేర్వేరు రంగాల్లో విస్తృతంగా వినియోగం లోకి వచ్చేస్తోందని గుర్తు చేశారు. నిమిషాలు, గంటల్లోనే పరిశోధన, ఉత్పత్తుల రూపకల్పన చేసే విధంగా క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ రివల్యూషన్ను అందుకోవడానికి ఏపీకి పూర్తి అవకాశాలు ఉన్నాయని, వర్తమాన యువత ఈ అవకాశాన్ని వినియోగించు కుంటే రాష్ట్రం కీలక స్థానానికి స్పష్టం చేశారు.

### విద్యార్థుల భవితకు ప్రత్యేకంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్

విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను, విద్యార్థుల భవితను దృష్టిలో ఉంచుకొని అమరావతి కేంద్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తోందని ఆచార్య మధు మూర్తి గారు పేర్కొన్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు ఊపొందుకున్నాయని, దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్వాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుందని, ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తున్నారు.

### సమగ్ర విద్యా ప్రణాళికతో ముందుకు

2025-26 విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ మరియు సాంప్రదాయ డిగ్రీ కళాశాలలలో క్వాంటం టెక్నాలజీస్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మైనర్ ప్రోగ్రామ్‌లను ప్రవేశ పెడుతూ సమగ్ర పాఠ్య ప్రణాళికతో ఉన్నత విద్యా మండలి ముందుకెళ్తోందని మధు మూర్తి తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ , 2020, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా, క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం టెక్నాలజీస్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం నిర్దిష్టమైన పాఠ్య ప్రణాళిక చట్రాన్ని ప్రత్యేక నిపుణుల కమిటీతో రూపొందించి దాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇప్పటికే విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఆచార్య మధు మూర్తి గారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు అధ్యాపకులే నిజమైన మార్గదర్శకులు కనుక క్వాంటం టెక్నాలజీని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు విలువ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రణాళికాబద్ధంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

### హ్యాకథాన్స్ తో మరింత అవగాహన

క్వాంటం కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలను, వాటి బోధనా ప్రాముఖ్యత పట్ల విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు వీలుగా అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ - 2025 కార్యక్రమంలో భాగంగా 10వ తేదీన రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో(శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ-తిరుపతి, ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-విజయవాడ, గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ -విశాఖపట్నం, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ - భీమవరం, 11వ తేదీన జేఎన్టీయూ-అనంతపురం)లో సెమి ఫైనల్ జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సెమీఫైనల్స్ లో ఒక్కొ కేంద్రంలో విన్నర్స్ గా నిలిచే పదిమందికి పది రకాల ప్రాబ్లం స్టేట్మెంట్స్ లో ఒక్కొక్కరికి 10,000 చొప్పున, అదేవిధంగా రన్నర్స్ గా నిలిచే పదిమందికి 5,000 చొప్పున పారితోషికాన్ని అందజేస్తామని ఆచార్య మధుమూర్తి గారు పేర్కొన్నారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలుసుకునేందుకు కర్నూల్ మార్కెట్ యార్డుకు రావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి తెలియజేశారు. ఉల్లి రైతులు పండించిన ధరకు అమ్ముతున్న ధరకు పొంతనలేదని ఉల్లి రైతులు కన్నీరు పెట్టుకునే స్థితిలో ఉన్నారని ఉల్లి పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని వారిని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని ఉల్లి పండించడానికి ఎకరానికి ఎనబై వేల నుండి లక్ష ఇరవై వేల వరకు పెట్టుబడీ అవుతుందని రైతులు చెబుతున్నారని కానీ క్వింటాలుకు 600 రూపాయల కంటే రావడం లేదని గత సంవత్సరం క్వింటాలకు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు ఉల్లి అమ్ముడు పోయిందని ఈసారి డిమాండ్ లేక ఉల్లి కొనడం కూడా కరువైందని దళారులు మంచి గ్రేడ్ అయితే కేవలం 600కు కొంటున్నారని రెండో రకం అయితే రెండు వందలు మూడు వందలు కొంటున్నారని పండించిన పంటలో పెట్టుబడులు కనీసం సగం కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారని మొన్న ఇద్దరు రైతులు ఆత్మహత్య యత్నం చేసుకోబోతే వైసీపీ కార్యకర్తలు అంటూ ముద్రవేసి వారిపై కేసులు పెట్టారని రైతులకు, పండించిన పంటలకు కూడా పార్టీలు ఉంటాయా అని ఇప్పుడే అర్థమైందని షర్మిల ప్రశ్నించారు.

కూటమి సర్కారుకు చంద్రబాబు ఇది తగదని మరీ చెబుతున్నామని ఉల్లి రైతులు చాలా కష్టాలలో ఉన్నారని 600 కంటే రావడం లేదని చంద్రబాబు డిఫరెంట్ అమౌంటు మొదటి ధర 1200 అయితే డిఫరెంట్ అమౌంట్ ప్రభుత్వం ఇస్తుందని అధికారుల మాట మీద రైతులు నమ్మకం లేదని చెబుతున్నారని, గతంలో కూడా చంద్రబాబు ఇదే విధంగా మాట ఇచ్చి దాటవేశారని రైతులు చెబుతున్నారని, ఇప్పుడు చంద్రబాబు డిఫరెంట్ అమౌంటు ప్రభుత్వం ఖాతాలలో వేస్తుందని చెప్పినా మాకు నమ్మకం కుదరడం లేదని రైతులు చెబుతున్నారని, రైతులకు చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారని ఉల్లి రైతులకు భరోసా కలిగించే విధంగా మాట్లాడారని రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారని రైతుల సంక్షేమానికి ఆర్థిక శాఖ అవసరం లేదని ఉల్లి, మిరప, పొగాకు పండించిన రైతులు చింతించాల్సిన అవసరం లేదని అవసరమైతే మార్క్ఫెడ్ సంస్థలను కూడా తెస్తామని విదేశాల నుండి ఆర్డర్లు తీసుకు వస్తామన్నారని, నాడు ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుందని మార్క్ఫెడ్ తో ప్రత్యక్షంగా కొనుగోలు చేస్తామన్నారని, వారు ఎందుకు కొనుగోలు చేయడం లేదని వీటికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతుకు 1200 మద్దతు ధర ఇవ్వలేదని ఉల్లి రైతులపై దృష్టి పెట్టి డిఫరెంట్ అమౌంటు వేయాలని, ఉల్లికి కనీస మద్దతు ధర 2400 రూపాయలు కల్పించాలని షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు.

రైతుల ఖాతాలో క్వింటాలుకు 1200 రైతుల ఖాతాలలో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిలా రెడ్డి గారు తెలియజేశారు. ముందుగా పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి నేరుగా కర్నూలు మార్కెట్ యార్డ్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చి ఉల్లి రైతులు ఉల్లి రైతుల వద్దకు వెళ్లి ముఖాముఖిగా వారితో మాట్లాడి కుటుంబ ప్రభుత్వంతో మాట్లాడి మీకు తప్పకుండా మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిసిసి అధ్యక్షు లు కర్నూల్ కాంగ్రెస్ ఇంచార్జి ఎఐసిసి సభ్యులు జె లక్ష్మీ నరసింహ యాదవ్, మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం ఖాసిం వలి, బి క్రాంతి నాయుడు, మురళీకృష్ణ రాజు అనంతరత్నం మాదిగ రమేష్ యాదవ్ చాకలి పుల్లయ్య గార్లపాటి మద్దిలేటి తేనే నాగరాజు బాలు యాదవ్, రాష్ట్ర పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు దామోదరం రాధాకృష్ణ చింతల మోహన్ రావు యాదవ్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కర్నూల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శులు రజాక్ వలి, పగిడాల అమన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అవిజ సూర్య ప్రకాశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మారుతీ రావు, కర్నూలు జిల్లా నాయకులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఈ లాజరస్ సాయినాథ్, శ్రీనిద్, ఆర్ ప్రతాప్ అబ్దుల్ హై ఎన్ సుంకన్న షేక్ మాలిక్ భాష జాన్ సదానందం వెల్దుర్తి శేషయ్య వశీ భాష జేమ్స్ కిషోర్ కేశవరెడ్డి మహిళా కాంగ్రెస్ బొగ్గుల హైమావతి, ఏ లలిత, నంద్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకన్న గౌడ్ ఉస్మాన్ భాష సికిందర్ మద్దిలేటి అతవుల్ల ఇంతియాజ్ రామసుందర్రెడ్డి షాజహాన్ బేగం మౌలాలి మనోహర్ బోలవరం నంద్యాల జిల్లా కేకేసి చైర్మన్ అనంతపూర్ జిల్లా కడప జిల్లా ఇన్చార్జి పటాన్ హబీబ్ ఖాన్ నంద్యాల జిల్లా మైనార్టీ చైర్మన్ జాకీర్ హుస్సేన్ జిల్లా కార్యదర్శి హుస్సేన్ జిల్లా కార్యదర్శి రెహమాన్ భాషా ఓర్వకల్లు మండల అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డి పాణ్యం మండల అధ్యక్షుడు మోసిన్ బేగ్ కల్లూరు మండల అధ్యక్షుడు చిన్నయ్య, నంద్యాల డీసీసీ ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, డీసీసీ లీగల్ సెల్ జీవన్ బాబు, భేతంచెర్ల మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, డోన్ మండల అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, ప్యాపిలి మండల అధ్యక్షులు మహేంద్ర నాయుడు మొదలగువారు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగ ళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనం తపురం జిల్లా పర్యటన నేపథ్యంలో డిఆర్డిఏ, డ్వామా శాఖల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక శక్తివంతంగా, పకడ్బందీగా చేపట్టా లన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల నుంచి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు అత్యంత భారీస్థాయిలో ప్రజలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా ప్రణాళికను గూగుల్ షీట్ లో ఎక్కించాలన్నారు. మధ్యాహ్నం నుంచి ఫోన్ చేసి మీ గ్రామాలకు బస్సు చేరిందా, బుధవారం ఎన్ని గంటలకు బయలుదేరుతారు, కార్యక్రమం వద్ద జాగ్రత్తగా ప్రజలను దింపడం, మధ్యాహ్నానికి చేరుకోవడం తిరిగి ఎప్పటికి వారి స్వస్థలాలకు వెళ్తారు అనే వివరాలను ముందుగానే తెలుసుకోవాలన్నారు. మండలాల వారిగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో ఏపీఎం, ఏపీవోలు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని యాడ్ చేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేసేలా చూడాలని, ఈ విషయమై డ్వామా పిడి పూర్తిగా మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ.మలోల, డిఆర్డిఏ పిడి శైలజ, డ్వామా పీడీ సలీం బాషా, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ

**- అన్నదానం మహాదానం**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**





**వేంపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** వేంపల్లి కు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు తోపురెడ్డి రవీం ద్రనాథ్ రెడ్డి తన మనవరాలు నిధిషా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేంపల్లి నాగమ్మ నగర్ కాలనీలోని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధుల ,అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని,అందులోనూ వృద్ధులకు ,అనాధలకు సేవ చేయడం మరింత గొప్ప అని,అటువంటి సేవను గత అనేక సంవత్సరాలుగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తూ ఉండడంహర్షనీయమని అన్నారు.అన్ని దానాలలోకెల్ల అన్నదానం గొప్పదని ,అటువంటి అన్నదానాన్ని తోపురెడ్డి రవీంద్రనాధ రెడ్డి తన మనవరాలు నిధిషా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల ,అనాధాశ్రమంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు సుజాత, పవన్ కుమార్ రెడ్డి ,లక్ష్మీదేవి , ప్రసాద్ రెడ్డి ,దేవి ప్రియాంక ,నిత్యశ్రీ, దీపికా రెడ్డి ,శిరీష ,సతీష్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న ,ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఏర్పాట్లు

## పరిశీలించిన రాష్ట్ర మంత్రులు





**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం,సెప్టెంబర్ 09:** అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ రాష్ట్రస్థాయి సభను ఈ నెల 10న నిర్వహిం చనున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవ్ఁతున్న సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న పనులను రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,ముఖ్య నాయకులు అది. కారులు మంగళవారం ఉదయం నిర్వహణ ఏర్పాటు పనులను పర్యవేక్షించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్,రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు

**- అడుగడుగునా అడ్డగించిన పోలీసులు**
**- అడ్డంకులు తొలగించుకొని ముందుకు నడిచిన వైసీపీ శ్రేణులు**
**- రైతు సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**





**విజయవాడ- సూర్యవాస్తవం, సెప్టెంబర్ 9:** యూరియా బ్లాక్ మార్కెట్ ను అరికట్టి రైతులకు సరిపడ యూరియా ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులకు తోడుగా "అన్నదాత పోరు ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు, విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తిరువూరు ఇంచార్జి నల్లగండ్ల స్వామిదాస్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ మరియు పలువురు రైతు విభాగం నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు .ముందుగా పార్టీ కార్యాలయం నుండి వైసిపి శ్రేణులు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించారు.ర్యాలీ కి అనుమతులు లేవని అడుగడుగునా పోలీసులు అడ్డగించారు.వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళుతున్న సమయంలో పోలీసులు అడ్డగించిన గాంధీ సెంటర్ వరకు వెళ్లి ముఖ్య నాయకులు ఆర్డీవో కార్యాలయంలోకి చేరుకుని నిరసన తెలిపారు.దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం లో రౌడీ రాజ్యం పాలన సాగుతుందని, చంద్రబాబు ఏదైతే చెప్పారో యూరియా గురించి ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి లోన వేయండి అని ఈరోజు నందిగామలో కూడా పోలీసు ల తీరు కూడా అలానే ఉందని పేర్కొన్నారు.పోలీసులు అడుగడుగునా అడ్డుకొని కేసులు పెడతామని బెదిరించిన పార్టీ శ్రేణులు గాని రైతులు గాని ఎక్కడ కూడా తప్పకుండా ర్యాలీగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారూ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.రైతుల విషయంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రైతు సమస్యలు పరిష్కరించకుండా రైతుల తరపున పోరాడే మా పార్టీ నాయకుల మీద కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ పాలన లో రాష్ట్రంలో మద్యం కొరత లేదు కానీ విత్తనాలు,ఎరువులు, యూరియా కొరత అధికంగా ఉందని పేర్కొన్నారు.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే వ్యవసాయ దండగ అనేవిధం గా ఆ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈరోజు రైతులకు అందించాల్సిన యూరియా ని బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతుంటే ప్రభుత్వం ద్వారా అందించే యూరియా కోసం రైతులు తమ పనులు మానుకొని పిఎసిఎస్ల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. బాధ్యతాయుతమైన అధికారైనటువంటి ఆర్డిఓ యూరియా కొరత చెప్పడం అతని బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గంలో ఎరువులు కోసం క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి వచ్చిందని, యూరియా దొరకక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.ఇది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం వారి నాయకుల సంపద దృష్టిలో భాగంగా యూరియాను బ్లాక్ మార్కెట్ కి తరలించి రైతులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటారని ఆరోపించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడం జరిగేదని పంట నష్టం నమోదులో ఇన్పుట్ సబ్సిడీలను కూడా సకాలంలో అందించడం జరిగిందని రైతుల కోసం వైఎస్ఆర్ ప్రభుత్వం వ్యవస్థీకృతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.కానీ నేటి ఈ ప్రభుత్వం రైతులు గోడు వినే ప్రభుత్వం కాదని వ్యవసాయం దండగనే రీతిలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.నందిగామలో ఎరువులు కొరత ను అధిగమిం చడానికి తీసుకుంటున్న చర్యల గురించి ఆర్డిఓ ని అడగగా ఎరువులు కొరత లేదని ఆయన చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు.ఎరువులు కొరత లేకుంటే రైతులందరూ పిఎసిఎస్ ల వద్ద కోసం క్యూ లైన్లో ఎందుకు పడిగాపులు కాస్తు న్నారని ప్రశ్నించారు.నందిగామ లో ఏఏ పెటిలైజర్ షాప్ లో యూరియా ని బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారో సమాచారం ఇస్తామని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణమే యూరియా బ్లాక్ మార్కెట్లో నియంత్రించి రైతులకు సరిపడా యూరియాను అంది ంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు విభాగాల అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం



**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఎర్రుపాలెం మండలం, తక్కెళ్లపాడు గ్రామ చెరువు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గనిఆత్కూరుకు చెందిన దంపతులు దుర్మరణం పాలయ్యారు. సేకరించిన సమాచారం ప్రకారం కంచికచర్ల మండలం, గని ఆత్కూరుకు చెందిన దామినేని శ్రీనివాస్ ,రజినీ దంపతులు బైక్పై వెళు ్తండగా, ఎదురుగా వస్తున్న కంచికచర్ల కు చెందిన కోళ్ల దాణా లారీ బైక్ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ ఉత్సవ్ గురించి రామ్ దేవ్ బాబాకు వివరించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, యోగా గురువు రామ్ దేవ్ బాబా మంగళవారం యాదృ చ్ఛికంగా ఒకరినొకరు కలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా చాటిచెప్పేలా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి రామ్ దేవ్ బాబా కు వివరించి విజయవాడ ఉత్సవ్ కు రావాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. రామ్ దేవ్ బాబా సానుకూలంగా స్పందించటమే కాకుండా విజయవాడ ఉత్సవ్ జరిగే ఆ 11 రోజుల్లో ఒక రోజు తప్పకుండా వస్తానన్నారు. యోగా గురువు రామ్ దేవ్ బాబా కి ఎంపీ కేశినేని శివనాథ్ సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఉత్సవ్ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే దసరా మహెూత్సవాలకు మరింత వన్నె తెచ్చే విధంగా సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మికత కలిసి పర్యాటకులతో పాటు భక్తులు, ప్రజలను అలరించే విధంగా విజయవాడ ఉత్సవ్ వుంటుందని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ ఉత్సవ్ గురించి వివరించిన అంశాలను రామ్ దేవ్ బాబా చాలా ఆసక్తిగా ఆలకించారు.

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఘన స్వాగతం



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. ఐసీడీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా పీడీ ప్రమీల, అనంతపురం పీడీ మల్లెపోగు నాగమణి, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ బాబా నూరుద్దీన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు.అనంతపురం వరకు ఆమెను అనుసరించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ నూరు భాషను సన్మానించిన శ్రీనివాస్ యాదవ్



**గుత్తి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** గుత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బర్దివలి నీ ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభు త్వం సోమవారం రోజు ఉత్తర్వులు విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ కోసం బర్ది నిబద్ధతతో 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం సమర్థ వంతంగా పనిచేశాడు. అన్ని వర్గాలతో సత్యం బంధాలు ఉన్న బద్రిను అధిష్టానం గుర్తించి. రాష్ట్ర ప్రభుత్వం. డైరెక్టర్ అవకాశం కల్పించింది.గుత్తి పట్టణంలోబర్దివలిని మర్యాదపూర్వంగా కలిసి. పులహారంతో.సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ మోడే శ్రీనివాస్ యాదవ్ కొ త్తపల్లి రమణ ఎర్రగుడి నారాయణ స్వామి లచ్చనపల్లి మాజీ సర్పంచ్ తిరుపాల్ మస్తాన్ ఎం రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ని కలిసిన టీడీపీ నాయకులు



**గుత్తి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:**గుత్తి తెలుగుదేశం పార్టీ మం డల కన్వీనర్ బర్దివలినీ రా ష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆంధ్రప్రదేశ్ నూరు భాష దూ దేకుల కార్పొరేషన్ డైరెక్టర్గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేసింది.తె లుగుదేశం పార్టీ కోసం,బర్ది వలీ నిబద్ధతతో 30 సంవ త్సరాల నుండి తెలుగు దేశం పార్టీ గెలుపు కోసంసమర్థవం తంగా పనిచేశాడు అన్ని వర్గాలతో సత్యం బంధాలు ఉం డడంతో బద్రివలిని అధిష్టా నం గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం నూరు భాష దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ అవకాశం కల్పించింది.అభిమానులు బర్దివలిని మర్యాద పూర్వంగా కలిసి పులహారంతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గోవిం దు,మాజీ సర్పంచ్ వైకుంఠ, గుత్తి మండల ఎస్సీ సెల్ అ ధ్యక్షుడు కొత్తపేట సూరి,డీ లర్ రమేష్, కొత్తపల్లి రమ ణ,లచ్చనపల్లి మాజీ సర్పం చ్ తిరుపాల్,మస్తాన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహబంధాల ఆరంభానికి ఫ్రెషర్స్ డే

- కొత్త విద్యార్థులకు సాధర స్వాగతం
- ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు,
- డైట్ రాయచోటిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** స్నేహబంధాల ఆరంభానికి , విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రెషర్స్ డే వేడుకలు తోడ్పడతాయని జిల్లా విద్యాశాఖాధికారి, డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం అన్నారు. రాయచోటి జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో మంగళవారం కొత్త విద్యార్థులకు సాదర స్వాగతం పలికే ఫ్రెషర్స్ డే వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో రెండవ సంవత్సరం విద్యార్థులు కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులను పేరుపేరునా పలకరిస్తూ సాదర స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ డీఈఓ మాట్లాడుతూ డైట్ విద్యాలయం ఛాత్రోపాధ్యాయులకు దేవాలయమని, ఇక్కడే భవిష్యత్తు ఉపాధ్యాయుల స్ఫూర్తి ఆవిష్కృతమవుతుందని తెలిపారు.ఇక్కడి శిక్షణ పొందిన వేలాది మంది ఉపాధ్యాయులుగా రాణిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే కొత్త విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా కళాశాల వాతావరణానికి అలవాటు పడేలా చేస్తుందన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు డీఈఓ బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో నాటకాలు, మిమిక్రీ, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలతో విద్యార్థులు కళాత్మక ప్రతిభను ప్రదర్శించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సూపర్ హిట్ ... సూపర్ సిక్స్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం...

- సీఎం సభకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు..
- గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుప్పం పరిశీలకులు



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్. సూపర్ హిట్ సభకు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళుతున్నారని గాజుల ఖాదర భాష పేర్కొన్నారు. మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి అన్ని సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తూ ముందుకు వెళుతున్న నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని సీఎం సభకు వచ్చే ప్రతి ఒక్కరికి కూడా భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని త్రాగునీటి బాటిల్స్ వాటర్ ప్యాకెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల సుపరిపాలనలో విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా పదవ తేదీన అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ కు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివస్తున్నారని ప్రజలందరూ రాష్ట్రంలో ఎంతో హాయిగా ఉన్నారని చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రమ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజలందరూ నమ్ముతున్నారని తెలిపారు బీసీలు ఎస్సీలు ఎస్సీలు మైనార్టీలు ప్రతి ఒక్కరికి కూడా అనేక రకాలుగా ప్రోత్సహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తెలిపారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున రోఫా శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో వీవీఎస్ శర్మ




**గాండ్లపెంట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** మండలంలోని కురుమామిడి గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని బుధవారం కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ చేపట్టిన యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ముఖ్యంగా రైతు సేవ కేంద్రానికి వచ్చినటువంటి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో రైతులతో మాట్లాడారు. ముఖ్యంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న నావో కొత్తరకం యూరియాను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. అదేవిధంగా తాసిల్దార్ బాబురావు ఈవో షాదాబ్ లు రెక్క మాను, కటారు పల్లి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. కటారుపల్లి, కురుమామిడి ఒక్కో రైతు సేవా కేంద్రానికి 6.3 టన్నుల చొప్పున యూరియాను ప్రభుత్వం సరఫరా చేసినట్లు ఏవో షాదాబ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమామిడి, చామానుగొంది సర్పంచులు సుధాకర్, శివప్ప నాయుడు, విఆర్ఓ కిష్టప్ప,చిన్నోడు, ఎంపీఈవోలు,పలువురు రైతులు పాల్గొన్నారు.

### సహజ ఎరువులు,

## నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలి

- జిల్లాలో యూరియా సమృద్ధిగా లభ్యం
- యూరియా అధిక ధరలకు ప్రైవేటు దుకాణాల్లో విక్రయిస్తే 08561293006 కు ఫిర్యాదు చేయండి:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9 :**సహజ ఎరువులు, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం ఉదయం ములకలచెరువు మండలం సోంపల్లిలో నానో ఎరువులు, జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు రైతుల అవసరానికి మించి 4000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని, అదనంగా 1000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అవసరమైతే మరిన్ని టన్నులు యూరియాను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా పేర్కొన్నారు. "యూరియా అధికంగా ఉపయోగించడం వల్ల భూమి సారాన్ని తగ్గించి భవిష్యత్తు తరాలకు నష్టాన్ని కలుగజేస్తుంది" అని కలెక్టర్ హెచ్చరించారు. కందిపంటలకు యూరియా అవసరం లేదని, ప్రతి పంటకు అవసరమైనంత మేరకే వాడాలని సూచించారు.

**ప్రైవేట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు**

"ప్రైవేట్ షాపుల్లో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదులు చేయాలి. రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి. ఎవరైనా అధిక రేటుకు కొనుగోలు చేసినట్లు సాక్ష్యాలు ఉంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదులకు 08561293006 నంబర్ను అందుబాటులో ఉంచారు. రైతుల పేర్లు గోప్యంగా ఉంచుతామని, దుకాణాల లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



**రైతు సేవా కేంద్రాల ద్వారానే ఎరువులు కొనుగోలు చేయండి**

రైతులు ఎల్లప్పుడూ రైతు సేవా కేంద్రాల ద్వారానే సరసమైన ధరకు ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఎకరానికి అవసరమైనంత యూరియా జిల్లాలో లభ్యమవుతోంది. రైతులు అధిక వినియోగం చేయకూడదు. సహజ పద్ధతులు, నానో యూరియా వినియోగం ద్వారా నేల సారం కాపాడుకోవాలి" రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

**ఆదర్శంగా నిలిచిన రైతు:** వేపూరి కోట పంచాయతీ రైతు అశోక్ కుమార్, కలెక్టర్ పిలుపు మేరకు టమోటాకు బదులుగా పసుపు బంతి పూల పంట వేసి ఐదు ఎకరాల నుంచి 10 లక్షల ఆదాయం పొందారని ఉదహరిస్తూ, ఇతర రైతులు కూడా ఇలాంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు.

**సహజ పద్ధతుల ద్వారా నేలసారం**

రైతులు కూడా ప్రయోగాత్మకంగా వరి పంటతో పాటు నవధాన్యాలు వేసి, నీరు కొన్ని రోజులు ఆపిన తరువాత అవి సహజ ఎరువులుగా మట్టిలో కలసి, కలుపు పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు నేల సారం పెరిగిందని కలెక్టర్ వివరించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ .. రసాయన ఎరువులు, యూరియా ఎక్కువగా వాడడం వల్ల పంట ఎక్కువగా వస్తుందనేది అపోహ మాత్రమే నని ఇది శాస్త్రీయంగా కూడా నిజమని తేలిందని అన్నారు. యూరియా వినియోగం అనేది పంటకి ఎంత అవసరమో అంత మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరి నారాయణ,జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ, మండల వ్యవసాయ అధికారులు ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం మాత్రమే మీ ఆరాటం - రైతు కోసం కాదు మీ పోరాటం



**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** నందిగామలో వైసిపి నేతలు అన్నదాత పోరు పేరుతో తలపెట్టిన కార్యక్రమంపై స్పందించిన నందిగామ మండల పిఎసిఎస్ చైర్మన్లు, నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు కూటమి నేతలు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కోట్ల రూపాయలు ముడుపులు కూడబెట్టుకున్నవారే ఇప్పుడు రైతు కోసం పోరాటం చేస్తున్నామన్న మాటలు చెప్పడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో ప్రజలకు 'పిచ్చి మందు' ఇచ్చామని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు 'మంచి మందు' ఇస్తోందని స్వయంగా వైసిపి నేతలే అంగీకరించారని దానికి సంతోషం తెలియజేసారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, ఆ సమయంలో ప్రతిపక్షనేత అయిన మా అధినేత నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం చేసిన పోరాటాన్ని తలచు కోవాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్స్టాల్మెంట్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని శాసనసభలో ప్రశ్నించగానే రాత్రికి రాత్రి చెల్లించిన ఘటనను గుర్తు చేస్తూ, ఇప్పుడు వైసిపి మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు గారికి ఎందుకు ఆ సంగతులు గుర్తు రావడం లేదని ప్రశ్నించారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, బ్లాక్ మార్కెట్ కి ఎక్కడా తావులేదని, అధికారులు నేరుగా పర్యవేక్షిస్తున్నారని వారు స్పష్టం చేశారు. అయితే దానిని కూడా రాజకీయం చేయాల నుకోవడం వైసిపి నేతల బలహీనతని వ్యాఖ్యానించారు.మరోవైపు, గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా కేవలం తమ పార్టీ కార్యకర్తలకే ప్రయోజనాలు అందించి, మిగతా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసిన ఘనత వైసిపిదేనని వారు తీవ్రంగా విమర్శించారు.సెక్షన్ 30 అమలులో ఉంటే ర్యాలీలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ విషయంలో కూడా వారికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. పత్రిక సమావేశంలో నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్, ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు జమ్మలమూడి హనుమంతరావు, మద్దుకూరి రామారావు, గర్మిడి సురేష్,మాదాల సురేష్,గాడిపర్తి శ్రీనివాసరావు,చెరుకూరి సాంబశివరావు, మాగలు అప్పారావు, మండలపార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురువులే సమాజానికి దిక్సూచి

- ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి దొరస్వామి

**కుప్పం -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** గురువులే సమాజానికి మార్గదర్శకులుగా ఉంటూ హితాన్ని అందిస్తారని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ దొరస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. . వారి సేవలు విలువ కట్టలేనిదని, వారి జీవిత కాలంలో విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కొవ్వొత్తిలా కరిగిపోతూ సమాజానికి ఎంతో సేవ చేస్తారని తెలిపారు. వారి సేవలను గుర్తించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుతున్నాయన్నారు. ఉపాధ్యా యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి రాష్ట్రపతి స్థాయికి చేరుకున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో





పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ దొరుస్వామిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడీ, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. మరో అధ్యాపకుడు జగదీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా వారి ఎదుగుదలకు కారణం ఉపాధ్యాయులనే విషయాన్ని మరిచి పోకకూడన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దానికి ఏ వృత్తి సాటిరాదన్నారు.

మిస్సైల్ మ్యాన్ దివంగత రాష్టపతి డాక్టర్ అబ్దుల్ కలాం తన పదవీ విరమణ తరువాత కూడా ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొన్నారని అన్నారు.ఆయన తుది శ్వాస ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే వీరమరణం పొందారని అన్నారు. అనంతరం అధ్యాపకులందరినీ విసి చేతుల మీదుగా దుశ్శాలువలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిశ్వరన్, సీనియర్ అద్యాపకులు జగదీష్ బాబు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## గణపతి బప్పా మోరియా రైతులకు ఇవ్వాలయ్యా

# యూరియా అంటూ... దద్దరిల్లిన నినాదాలు



**కొత్తపేట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులు కార్యకర్తలు నాయకులు నిరసనలతో పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబి, గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు తాటి శివకుమార్ పాల్గొన్నారు. రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట మాజీ అముడా చైర్మన్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద నుండి పాదయాత్రగా కొత్తపేట రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయం వెళ్లారు. శాంతియుత ర్యాలీకి పోలీసులు అడు గడుగునా ఆంక్షలు విధిస్తూ రైతులు కార్యకర్తలను ఎక్కడికక్కడ నిలువరించే ప్రయత్నం చేశారు. నిలువరించే ప్రయత్నంలో జగ్గిరెడ్డి రోడ్డుమీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కు జిల్లాలో యూరియా కోకో మరియు అరటి రైతులు పడుతున్న కష్టాలపై వినతిపత్రం అందజేశారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా అందకుండా కూటమి ప్రభుత్వం దళారులతో చేతులు కలిపి సుమారు 200 నుంచి 300 కోట్ల స్కామ్ చేశారు. గాఢ నిద్రలో ఉన్నటువంటి వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు నిద్రలేవాలి. ఆరు లక్షల అవసరమైతే మేము 9 లక్షల టన్నులు తెచ్చామన్న చంద్రబాబు నాయుడు యూరియా ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. రైతుల పక్షాన జగన్మోహన్ రెడ్డి పోరాటం చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న నాయకులు బండారు సత్యానంద రావు మాట్లాడుతూ రైతులకు ఎక్కడా యూరియా కొరత లేదు అందరికీ యూరియా మేమిస్తున్నామని చెప్తున్నారు. బండారు సత్యనారాయణ రావు మొద్దు నిద్ర పోతున్నారు ఆయన బహుశా పొరపాటు పడి ఉంటారు.

ఇక్కడ యూరియా అందుబాటులో లేదు మద్యం ఏరులై పారుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి షేక్ వల్లి బాబా, రైతులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

**- అసత్య ప్రచారాలతో వైసీపీ కుటిల రాజకీయం: ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** రాష్ట్రంలో, జిల్లాల్లో, కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసు కోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువుల వినియోగం పూర్తయిందని తెలిపారు. వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న గత సంవత్సరం ఈ సమయానికి ఎన్ని బస్తాల యూరియా రైతులకు అందిందో అంతకుమించి ఈ సంవత్సరం సరఫరా జరిగిందని అయినా వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అందుకె క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు. రూ.265 కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. గతంలో మామిడి రైతులకు ఇబ్బంది వచ్చిన సందర్భంలోనూ, పొగాకు రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ, ఉల్లి రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించిందని ఎమ్మెల్యే బండారు తెలిపారు. వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా యూరియా అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఎక్కడ ఏది జరిగినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ముడిపెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. హెరిటేజ్ ఫ్రెష్ లలో ఉల్లిపాయలు అమ్ముతున్నారని ఆయన మాట్లాడడం ఇందుకు నిదర్శనం అన్నారు. హెరిటేజ్ ఫ్రెష్ లను చంద్రబాబు నాయుడు గతంలో ఎప్పుడో అమ్మి వేశారని అయినా ఈ విధంగా అబద్ధాలు ప్రచారం చేయటం జగన్మోహన్ రెడ్డికి మామూలైపోయిందన్నారు. వైసిపి జిల్లా నాయకులు సైతం జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకపోయినా ఇష్టా రీతిన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బ్లాక్ మార్కెట్ కి యూరియాను తరలించారని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అబద్ధాలు చెబుతున్న వైసీపీ నాయకులకు చెంపపెట్టులా ప్రతి పిఏసిఎస్ లలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. రైతులెవ్వరు ఈ దుష్ప్రచారాన్ని విశ్వసించాల్సిన పని లేదన్నారు. గతంలో వైసిపి హయాంలో రైతుల్ని నానా ఇబ్బందులు పెట్టినా ఆ పార్టీ నాయకులు నేడు రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలి అని అనుకుంటే కుదరదన్నారు. ఈ అంశాన్ని రైతులు సైతం గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు, గనిశెట్టి వీరేష్, పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, మాకే నాగభూషణం, దునబోయిన ఏడుకొండలు, అప్పారి శ్రీను, మెడిది వెంకటేశ్వరరావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఐఎండి

# కార్యాలయం ఏర్పాటు దిశగా అడుగులు

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**




**అమలాపురం- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** కోనసీమ ప్రజలు ప్రకృతి వైపరీత్యాల నుండి జాగ్రత్తపడేందుకు వీలుగా అమలాపురంలో భారత వాతావరణశాఖ (ఐఎండి) కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచనలో ఉందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐఎండి అధికారులు స్థానిక ఓనూలమ్మ దేవాలయం వద్ద సేకరించిన 50 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయడానికి ఆ స్థలం అనువుగా ఉందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యాలయం ఏర్పడడం ద్వారా ముందస్తు హెచ్చరికలు అందించబడతాయి. ఫలితంగా ప్రభుత్వాలు అవసరమైన చర్యలు సమయానికి తీసుకోవడమే కాకుండా, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండగలరని కలెక్టర్ అన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారత వాతావరణశాఖ వర్షం, ఎండ, మేఘం, చలి వంటి అంశాలపై రోజువారీ, వారాంతర, దీర్ఘకాలిక సూచనలు అందిస్తుందని ఆయన వివరించారు. తుఫానులు, వడగండ్ల వాన, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరికలు ఇవ్వడమే కాకుండా రైతులకు పంటల నిర్వహణపై విలువైన సలహాలు అందిస్తుందని తెలిపారు. అంతేకాక, విమానయానానికి కావలసిన వాతావరణ సమాచారం, సముద్ర తుఫానులపై మత్స్యకారులకు సూచనలు, వాయు నాణ్యత కొలతలు, ఆరోగ్య హెచ్చరికలు, పాఠశాలలు కాలేజీల్లో వాతావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవలను ఈ శాఖ అందిస్తుందని కలెక్టర్ వివరించారు. భవిష్యత్ వాతావరణ మార్పులను అంచనా వేయడం, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, రక్షణ రంగాలకు అవసరమైన సమాచారం అందించడం వంటి కీలక బాధ్యతలు కూడా ఈ శాఖదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ మెట్రోలాజికల్ ఆఫీసర్ ఇంచార్జ్ జి విఠల్ బాబు, మచిలీపట్నం డిపర్ వెథర్ రాడార్ స్టేషన్ శాస్త్రవేత్త సందీప్ ప్రేయక్, స్థానిక తహసీల్దార్ అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై ఉచిత అవగాహన

**- స్క్రీనింగ్ పరీక్షలు**
**-60 మందికి వైద్యసేవలు**
**- మహిళలు తప్పక వినియోగించుకోవాలి**




**పెళ్లకూరు- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం నెల్లబల్లి ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు "శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్" మరియు "టాటా ట్రస్ట్" ఆధ్వర్యంలో క్యాన్సర్పై ఉచిత అవగాహన సదస్సు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నవారికి "టాటా ట్రస్ట్" ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి జూ పార్క్ సమీపంలోని స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్ లో తక్కువ వ్యయంతో, ప్రముఖ వైద్యులచే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు డా. సుజాత, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హేమంత్కుమార్ తెలిపారు.ఈ సదస్సులో మొత్తం 60 మందికి వైద్యసేవలు అందించామని వారు వివరించారు. ముఖ్యంగా 25 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సులోని మహిళలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని హేమంత్కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. వెంకయ్య బాబు, రెడ్డి కుమారి, మెహతాజ్ (స్టాఫ్ నర్స్), ఎం.ఎల్.హెచ్.పి దేవి, ఏఎన్ఎంలు లలిత, శారద, ఆశా వర్కర్లు, గొట్టిప్రోలు పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# " నాడు వాయిద్య కళాకారుడు... నేడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు "



**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** పత్తికొండ మండలం పులికొండ గ్రామం లో ప్రాథమి ఉపాధ్యాయులుగా గ్రామీణ పేద విద్యార్థులకు, వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తూ విధులు నిర్వహిస్తున్న ఎం మారుతికి గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్, ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ శ్రీ ఎం అశోక్ కుమార్ పత్తికొండ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ మారుతి ఉద్యోగం రాకముందు వారి సోదరులతో కలిసి దాదాపుగా పది సంవత్సరాలు " సైడ్ డ్రం " వాయిస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ, బార్బర్ సెలూన్ నడుపుతూ, వీలు చిక్కినప్పుడల్లా, ఖాళీ సమయాల్లో కష్టపడి చదివి ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగా నిలవడం చాలా ఆదర్శంగా ఉంది అని తెలియజేశారు. మారుతి రూమ్మేట్స్ అండ్ ఫ్రెండ్స్ వారిని ప్రత్యేక మెమొంటోతో ఘనంగా సత్కరించారు. వారి మిత్రుడు, ఎయస్ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పయ్య మాట్లాడుతూ మా మిత్రుడు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా నిలవడం మా మిత్రులందరికీ చాలా ఆనందంగా ఉంది అన్నారు.

## రెడ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని

# జగన్‌ను కలిసిన ఆర్‌సిడిఎస్ నేతలు



**నాయుడుపేట -సూర్య వాష్యం, సెప్టెంబర్ 09:** రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నేతలు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ కు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రెడ్డి రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు.అలాగే రెడ్డి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రెడ్డి సామాజిక వర్గాలపైఅక్రమ కేసులు నమోదవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు రుణ మాఫీ,పంట నష్ట పరిహారం అందకపోవడం వంటి సమస్యలను వివరించారు.రెడ్డి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సక్రమంగా లభించడం లేదన్నారు.రెడ్డి విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు అందడం లేదన్నారు.రెడ్డి వారసత్వ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం నుంచి గుర్తింపు లేదన్నారు.భవిష్యత్తులో రెడ్లందరూ ఐక్యంగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా స్పందించిన జగన్మోహన్ రెడ్డి రెడ్డి కమ్యూనిటీకి ఎల్లప్పుడూ అండగా ఉంటానని,ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని,రెడ్ల గౌరవం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ సి డి ఎస్ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,నేషనల్ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగల్రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి,రాష్ట్ర మహిళా కోఆర్డినేటర్ పద్మప్రియ రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జయసింహ రెడ్డి,రాష్ట్ర ఐటీ వింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి,రీజియన్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బా రెడ్డి,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భయపరెడ్డి,ప.గో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,ప.గో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల నిఘా నీడలో అనంతపురం

**- సూపర్ సిక్స్ - సూపర్ హిట్**
**విజయోత్సవ సభ కోసం 55 డ్రోన్లతో నిఘా**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఈ సభ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 250 నూతన కెమేరాలతో కలుపుకుని ఇదివరకే ఉన్న నగరంలో 400 సిసి కెమేరాలు వినియోగించారు .శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మాబ్ కంట్రోల్, నేర నియంత్రణ, తదితరాలపై ప్రధాన దృష్టి సారించరూ.రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు... జిల్లా ఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో రంగంలోకి సుశిక్షితులైన డ్రోన్ ఆపరేటర్లు చేత నిర్వర్తించారు. సభాస్థలి, వేదిక, హెలీప్యాడ్ , ప్రముఖులు పర్యటించే రహదారులు/ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, డైవర్షన్ పాయింట్స్, సభకు వచ్చి వెళ్లే రహదారులు... ఇలా అన్ని కోణాల్లో కవర్ చేస్తూ డ్రోన్లు పోలీసు సిబ్బంది ప్రయోగించారు.విజయోత్సవ సభ పూర్తిగా కవరయ్యేలా సిసికెమెరాలు ఏర్పాటుచేసి వీటితో పాటు నగరంలో మరియు విజయోత్సవ సభ దారుల్లో ట్రాఫిక్ పరిస్థితులు ఎప్పటికప్పుడు సమీక్షించి తదనుగుణంగా చర్యలు తీసుకునేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టారు.డ్రోన్లు, సిసికెమేరాల పనితీరు పర్యవేక్షించి తదనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేట్టేలా అప్రమత్తం చేసేందుకు సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ ఏర్పాటు... సదరు విభాగానికి ఇన్చార్జి గ అధికారిగా డి.ఐ.జి సత్య ఏసుబాబు నిర్వర్తించారు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** మదనపల్లెలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరాడు. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై బాదితుని కుటుంబీ కులు, టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. మదనపల్లె పాయి రామన్న వీధిలో కాపురం ఉం టున్న సోమశేఖర్ (20) డిగ్రీ వరకు చదివి ఇంటి పట్టునే ఉంటున్నాడు. ఇంతలో ఏం కష్టం వచ్చిందో ఏమో.. సోమ శేఖర్ తను ఉంటున్న ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులు గమనించి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి సోమశేఖర్ ను ఉరి నుంచి తప్పించారు. అనంతరం బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్య చికిత్స లు అందించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పేకాట స్థావరంపై సీఐ జయన్న మెరుపు దాడి..

**- 50 మంది అరెస్ట్**
**- 1,40,000 నగదు,40 సెల్ ఫోన్లు,5 బైకులు స్వాధీనం**





**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** పత్తికొండ పట్టణంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసి 50 మందిని అరెస్టు చేశారు. పత్తికొండ సీఐ జయన్న తెలిపిన వివరాల ప్రకారం.. పత్తికొండ పట్టణం స్థానిక చౌడమ్మ వీధిలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం నాడు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 50 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.లక్ష 40 వేలు నగదు, 40 సెల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ జయన్న మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తాట తీస్తామని హెచ్చరించారు

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలి రండి

**- అనంతపురం జనసేన నాయకులు జయకృష్ణ**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** నేడు అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జనసేన నాయకులు జయకృష్ణ పిలుపునిచ్చారు.మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ఈ నెల 10న అనంత పురంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్, బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొనే బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, జనసేన నాయకులు, సైనికులు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలి సభను జయప్రదం చెయ్యాలని కోరారు.

### కేంద్ర ప్రభుత్వ సహకారంతో

# ఎరువులు కొరత తీర్చడానికి సిద్ధం

**- రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరాపై వాస్తవాలు తెలుసుకో జగన్**
**- జగన్ పై మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ధ్వజం**



**శాంతిపురం– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** రాష్ట్రంలో ప్రతి కార్యక్రమాన్ని రాజకీయం చేసి లబ్ధిపొందాలని వైసీపీ ప్రయత్నం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ధ్వజమెత్తారు.మంగళ వారం ఆయన మీడియాకు ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ప్రచారాలు, కుట్రలతో ఉనికి కోసం వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు.అధికారంలో ఉన్న 5 ఏళ్లు కనీసం పొలంలో అడుగు పెట్టని జగన్ ఇప్పుడు రైతుల కష్టాలు అంటూ డ్రామా మొదలుపెట్టాడని పేర్కొన్నారు.ప్రజల్లో తమ పార్టీ ఉందని చెప్పుకోవడానికి, కాడి వదిలేసిన తమ పార్టీ కార్యకర్తల్లో నైతిక స్థైర్యం నింపడానికి రైతుల పేరుతో రోడ్డెక్కుతాం అంటూ ప్రకటనలు ఇస్తోందని తెలిపారు.నాడు పంటకాలువల్లో పూడికలు తీయని వాళ్లు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే రైతులు నమ్మాలా ?రాష్ట్రంలో ఎరువుల విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలియాలి. **ఎరువుల సరఫరా, లభ్యత పై ఇవీ వాస్తవాలు:** ఎరువుల సరఫరా విషయంలో పలు చోట్ల సమస్యను గుర్తించిన ప్రభుత్వం తొలి రోజు నుంచి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తోంది. మన రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ కే 6.91లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారు. ఇది మొత్తం ఖరీఫ్ సీజన్ కు కేటాయించినది. అయితే రాష్ట్రంలో రైతులు సీజన్ మొదలైన నాటికే ఎక్కువ యూరియా కొనుగోలు చేశారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలోని రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నులయూరియా వినియోగించారు. గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీ నాటికి మన రాష్ట్రంలో 5.06 లక్షల టన్నుల యూరియాను కొనుగోలుచేయగా ఈ ఏడాది రైతులు ఇప్పటి వరకు 6.11 లక్షలు టన్నుల యూరియా కొనుగోలు చేశారు. అంటే అదనంగా 1.04 లక్షల టన్నుల యూరియా ఎక్కువ కొన్నారు. యూరియా తో పాటు డిఎపి, ఇతర ఎరువులు కూడా గత ఏడాది కంటే 20 శాతం అధికంగా రైతులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం 80,503మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయి. మరో 10 రోజుల్లో మరో 30 వేల టన్నుల యూరియా వస్తుంది. ఇవే కాకుండా దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియాలో మరో 80 వేల టన్నుల మన రాష్ట్రానికి కేటాయించారు. అందులో ఇప్పటి వరకు 12 వేల టన్నులు మాత్రమే ఇప్పటి వరకు వచ్చింది. రాబోయే రోజుల్లో మిగిలిన మొత్తం కూడా వస్తుంది. కేంద్ర మంత్రి జెపీ నడ్డాతో ముఖ్యమంత్రి మాట్లాడితే కాకినాడ పోర్టు కువచ్చే వెజల్ నుంచి 7రాక్ లు ఇచ్చేందు కు అంగీకరించారు. అలాగే వైజాగ్, న్యూ మంగళూరు, రాయఘడ్ పోర్టుల నుంచి కూడా మనకు యూరియా వస్తోంది.ఇలా మొత్తం అదనంగా మనకు 50 వేల టన్ను లు అందుబాటులోకి వస్తుంది.వాస్తవంగా చూస్తే రైతులు ఇతర ఎరువుల కంటే యూరియానే ఎక్కువ వాడుతారు. ఇదిసాంప్రదాయంగా వస్తోంది. దీనికి కారణం తక్కువ ధరలకు లభించడమే.45 కేజీ యూరియా బస్తా రూ.250 కే రైతులకు అమ్ముతున్నారు. దీనిపై కేంద్రం రూ. 1900 సబ్సిడీగా భరిస్తోంది. ఇదే సమ యంలో డిఎపి ధర రూ1350 పెట్టి కొను గోలు చేయాల్సి ఉంది. ఇతర కాంప్లెక్స్ ఎరువులు ధరలు యూరియాతో పోల్చితే చాలా అధికంగా ఉంటాయి. యూరియా కేటాయింపులు, సరఫరాపై స్వయంగా సీఎం ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తున్నారు. ఇలా ఏ మాత్రం అవకాశం ఉన్నా ప్రజలకు సమస్య రాకుండా ప్రభుత్వంపనిచేస్తుంటే వైసీపీ వాస్తవాలు దాచి పెట్టి రాజకీయ డ్రామాలు ఆడుతోంది. కర్నూలు జిల్లా కోడుమూరు లో ఉల్లిరైతుల ఆత్మహత్యా యత్నం అంటూ డ్రామా ఆడించి దొరికి పోయింది. చివరికి తమ కుట్రల కోసం రైతులను కూడా వాడుకునే పార్టీ అన్న దాతల గురించి మాట్లాడే హక్కు ఆ పార్టీ కి లేదు. సమర్థ నీటి నిర్వహణతో సాగువిస్తీర్ణం పెరిగి యూరియా వినియోగం గతంలో కంటే పెరిగింది. కృష్ణా, గోదావరి డెల్టాలతో పాటు రాష్ట్రం లోని నెల్లూరు, తిరుపతి తదితర ప్రాంతా ల్లో 1.6లక్షల ఎకరాల అదనంగా సాగైంది. రబీ సీజన్ కోసం కూడా 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కూడా సిద్ధ చేసుకుంటున్నాం. **ధరల స్థిరీకరణతో రైతులకు అండగా ప్రభుత్వం :** అలాగే కాఫీ రైతుల కొత్త తెగులు వల్ల సమస్య వస్తే తక్షణం స్పందించి ఆ పంటను తొలగించి రైతులకు పరిహారం ఇస్తున్నాం. అసలు రాష్ట్రంలో కాఫీ ఎక్కడ పండుతోందో ఫేక్ పార్టీకి తెలుసా అని ప్రశ్నించారు. మార్కెట్ ఒడిదుడుకుల వల్ల మామిడి, పొగాకు, మిర్చి, కోకో రైతులకు ఇబ్బందులు వస్తే తక్షణం స్పందించింది కూటమి ప్రభుత్వం.హెర్డీ బర్లీ పొగాకు రైతును ఆదుకునేందు కు రూ.200 కోట్లు విడుదల చేశాం. మామిడి రైతులకు రూ.260 కోట్లు ఇచ్చి మేం ఆదుకుంటే రోడ్డుపై మామిడి కాయలు వేసి తొక్కించింది మీరు.కోకో రైతులకు ఇబ్బందులొస్తే తక్షణం రూ.20 కోట్లు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం మాది.ఏనాడైనా మీ హయాంలో రైతులనుఆదు కునేందుకు తాడేపల్లి ప్యాలెస్ బయటకు వచ్చారా? బాపట్ల జిల్లాలో కాలువల్లో పూడికలు తీయక వరద వచ్చి పంటలు మునిగితే రెడ్ కార్పెట్ వేసుకునిపంటలు చూడడానికి వచ్చిన వాళ్లు నేడు రైతుల గురించి మాట్లాడుతున్నారు. జగన్ పాలనలో అసలు ధరల స్థిరీకరణ కింద ఒక్క పైసా పంటలకు ఇచ్చి ఆదుకున్నారా? అని ప్రశ్నించారు.అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలో రూ.3200 కోట్లు ఇచ్చాం, రైతులకు మళ్లీ భూసార పరీక్షలు చేస్తున్నాం.మీరు ఆపేసిన సూక్ష్మ పోషకాలను అందిస్తున్నాం. ఇరిగేషన్ పనులు పూర్తి చేసి ప్రాజెక్టుల్లో నీళ్లు నింపుతున్నాం. చెరువులు నింపుతున్నాం. సీమను హార్టిక ల్చర్ హబ్ గా చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. రూ. 13500 కోట్లు పెట్టి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించిందన్నారు. మద్దతు ధర కోసం నాడు డిమాండ్ చేస్తే రైతులను అరెస్టు చేసిన ప్రభుత్వం నేడు నీతులు చెపుతూ ఫేక్ రాజకీయాల తో ప్రజలనుమోసం చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు.

## పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

**- గ్రామస్తుల ఫిర్యాదు**
**- విచారణ జరపాలని డిమాండ్**



**పెళ్ళాకూరు– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:**తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలంలోని శిర సనంబేడు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 సంవత్సరం నుంచి ఇప్పటివరకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్ఎఫ్ ఫండ్స్, జనరల్ ఫండ్స్ను సక్రమంగా వినియోగించకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేసి, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని, దుర్వినియోగం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నిధులను గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు.ఫిర్యాదు కార్యక్రమంలో వేలూరు రమేష్ రెడ్డి, కిష్టయ్య, ప్రసాద్, నవీన్, మోహన్ రెడ్డి, జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోంది

**- కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి**




**పెళ్లకూరు– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ పార్టీ పిలుపు మేరకు ఈరోజు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాల ఎదుట రైతుల సమస్యలపై ధర్నాలు నిర్వహించారు. సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో భారీగా రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు సూళ్లూరుపేటలోని కూరగాయల మార్కెట్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, అక్కడినుంచి ర్యాలీగా బయలుదేరి రెవెన్యూ కార్యాలయం చేరుకొని ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య సారథ్యం వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, "ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా తీవ్రమైన కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. రైతులకు ఎలాంటి కష్టమొచ్చినా మా పార్టీ అండగా ఉంటుంది. రైతు సంక్షేమమే మా పార్టీ ధ్యేయం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనేకమంది వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ధర్నా విజయవంతం చేశారు.

## నేడు అనంతపురానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9: నేడు ఉ. 11.30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి విమానంలో పుట్టపర్తికి బయలు దేరుతారు. మ.12.30కి పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. మ.12.40కి హెలికాప్టర్లో అనంతపురానికి బయలుదేరుతారు. మ.1.00కి అనంతపురానికి చేరుకుంటారు. మ.2–సా.4.30 వరకు ఇంద్రప్రస్థ మైదానంలో జరిగే 'సూపర్ 6–సూపర్ హిట్' సభలో పాల్గొని ప్రసంగిస్తారు..సభ ముగిశాక పుట్టపర్తి విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి మంగళగిరికి వెళ్తారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కదిరి –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9: దేశంలో అత్యధికంగా పెరుగుతున్న ధరల నియంత్రణ కొరకై ప్రధాని మోడీ అధిక ధరలను నియంత్రిస్తూ తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాధవ్ ఆదేశాల మేరకు, కదిరి లో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సాదిక్ భాషా ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని గాంధీ నగర్ లో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సాదిక్ భాషా మాట్లాడుతూ సగటు మనిషి కష్ట నష్టాలు తెలుసుకొని దేశంలో మధ్యతరగతి కుటుంబాలకు ధరలను నియంత్రించడంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ముందంజలో ఉంటారని భరోసా ఇచ్చారు , ప్రజలకు , నిరుపేదలకు అనుగుణంగా ఉండే ధరలను ఏర్పాటు చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎల్లవేళలా వెన్నంటే ఉండి ప్రభుత్వ మద్దతు తెలిపే విధంగా మైనార్టీ మోర్చా ఉంటుందని తెలియజేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి శాఖకార్యక్రమాలలో మైనార్టీ మోర్చా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, తేపల్లి రామకృష్ణ, ప్రభుత్వ వైద్యశాల బోర్డు సభ్యులు సోమాల కేశవరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మైనుద్దీన్, మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ షేక్ షమీవుల, వారి ఇంతియాజ్, రామ్మోహన్, రమేష్ బాబు, కదిరి మైనార్టీ మోర్చా నాయకులు, సభ్యులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## ఉస్తాద్ భగత్ సింగ్..
# మళ్ళీ బిజీబిజీగా పవన్

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు సుజీత్ డైరెక్షన్‌లో రూపొందుతున్న O G, మరోవైపు హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్. ఈ రెండు సినిమాలపైనా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ పవన్ కాంబినేషన్‌కి "గబ్బర్ సింగ్" విజయంతో ఉన్న క్రేజ్ వేరే స్థాయిలో ఉంది. ఇప్పటికే ఉస్తాద్ భగత్ సింగ్ షూట్‌కు సంబంధించిన కొన్ని షెడ్యూల్స్ పూర్తి కాగా, తాజా అప్‌డేట్ ప్రకారం ఈరోజు హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది. ఇందులో పవన్ కళ్యాణ్ జాయిన్ కావడంతో ఫ్యాన్స్‌లో హైప్ మరింత పెరిగింది. ఈ షెడ్యూల్‌లో పవన్‌తోపాటు హీరోయిన్ రాశి ఖన్నా పాల్గొననున్నారు.

వీరిద్దరిపై డైనమిక్ సాంగ్‌ని తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేయనున్న ఈ సాంగ్ కోసం ప్రత్యేక సెట్స్ వేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్ కొన్ని రోజులు కొనసాగనుంది. ఇందులో సాంగ్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు కూడా షూట్ చేయనున్నారని ఇండస్ట్రీ టాక్. రాశి ఖన్నా పవన్ స్క్రీన్ కెమిస్ట్రీ ఈ సినిమాకి కొత్త ఫీల్ ఇస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ ప్రాజెక్ట్‌లో మరో హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తుండటం కూడా సినిమాపై అదనపు ఆకర్షణగా మారింది. ఫ్యాన్స్ అయితే ఈ లేటెస్ట్ షెడ్యూల్ అప్‌డేట్‌తో ఎక్సైట్మెంట్‌లో ఉన్నారు. మైత్రి మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ మాస్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఇప్పటికే సౌండ్‌ట్రాక్‌పై అంచనాలు పెరిగాయి. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుందని మ్యూజిక్ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి, పవన్ కళ్యాణ్ సాంగ్ షూట్‌లో జాయిన్ అవ్వడం సినిమాకు కొత్త ఊపునిచ్చింది. షూటింగ్ ప్రోగ్రెస్ వేగంగా జరుగుతుండగా, ఫ్యాన్స్ మాత్రం ఎప్పుడెప్పుడు సాంగ్ టీజర్ వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ ఏడాది చివర్లో ప్రమోషన్లు స్టార్ట్ చేసి, 2026లో సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ టార్గెట్ చేస్తున్నారు.

## ఆమిర్‌తో
# లోకేష్ కనకరాజ్.. అంతా బుస్



'కూలీ' సినిమాలో ఒక్కో పాత్ర గురించి విడుదలకు ముందు ఇచ్చిన బిల్డప్‌కు, సినిమాలో ఉన్న విషయానికి అసలు పొంతన లేదు. అన్నింటికంటే ఎక్కువ డిజప్పాయింట్ చేసిన క్యారెక్టర్ నాగార్జున చేసిన సైమన్ పాత్రదే. కొన్ని నెలల పాటు నాగ్ వెంట పడి.. ఆరేడుసార్లు నరేషన్ ఇస్తే కానీ నాగ్ ఒప్పుకోలేదని లోకేష్ చెప్పాడు. అంత విషయం ఈ పాత్రలో ఏముందో సినిమా చూసిన ప్రేక్షకులకు అంతుబట్టలేదు.

ఇక బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన ఆమిర్ ఖాన్.. ఈ చిత్రంలో క్యామియో చేశాడంటే తన పాత్ర మామూలుగా ఉండదని అనుకున్నారు. అదొక సిల్లీ క్యారెక్టర్‌లా తోచింది సినిమా చూస్తే. ఇక 'కూలీ' రిలీజ్‌కు ముందు ఇంటర్వ్యూల్లో లోకేష్ కనకరాజ్.. ఆమిర్ ఖాన్‌తో ఓ సూపర్ హీరో సినిమా చేస్తానని దాని గురించి కూడా తెగ హైప్ ఇచ్చే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే. మీడియాలో కూడా దీని గురించి గొప్పగా రాశారు. తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి ప్రతి ఇంటర్వ్యూలో ఇలా హైప్ ఇవ్వడం లోకేష్‌కు అలవాటే. ఐతే తాజా సమాచారం ప్రకారం లోకేష్, ఆమిర్ సినిమా తెరకెక్కే అవకాశమే లేదట. లోకేష్‌కు ఆల్రెడీ చాలా కమిట్మెంట్లు ఉన్నాయి. ఖైదీ-2, విక్రమ్-2, రోలెక్స్.. ఇలా తన గత చిత్రాల్లోని పాత్రలతోనే మూడు సినిమాలు చేయాల్సి ఉంది. వీటి గురించి కూడా ఎప్పట్నుంచో ఊరిస్తున్నాడు తప్ప.. ఏదీ ముందుకు కదలడం లేదు. 'ఖైదీ-2' పక్కా అనుకుంటే.. ఇప్పుడేమో రజినీకాంత్, కమల్ హాసన్ కాంబినేషన్లో మల్టీస్టారర్ అంటూ ఓ ప్రచారం మొదలైంది. ఖైదీ-2 సంగతే తేలట్లేదంటే.. ఇక విక్రమ్-2, రోలెక్స్ సినిమాలు ఉంటాయో లేదో తెలియదు. ఆమిర్ సినిమా అయితే అసలు తెరకెక్కేందుకు ఏమాత్రం అవకాశం లేదన్నది కోలీవుడ్ సమాచారం.

పైగా 'కూలీ'లో ఆమిర్ పాత్ర తుస్సుమనిపించడంతో లోకేష్, ఆమిర్ కాంబినేషన్ మీద ప్రేక్షకులకు పెద్దగా ఆసక్తి కూడా ఉండే అవకాశం లేదు.



# హాకి విజేత భారత్



ఆసియా హాకీ కప్ ఫైనల్లో భారత జట్టు ఘన విజయం సాధించింది. 8 ఏళ్ల తరువాత ఆసియా హాకీ కప్‌ను అందుకుంది. దక్షిణ కొరియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో భారత్ 4-1తో విజయం సాధించింది. ఈ గెలుపుతో 2026 హాకి వరల్డ్ కప్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తరపున దిల్‌ప్రీత్ సింగ్ 28, 45 నిమిషాల వద్ద రెండు గోల్స్, చేయగా, సుఖ్జీత్ సింగ్ 1, అమిత్ రోహిదాస్ 50వ నిమిషం నాల్గో గోల్ వేశాడు. కాగా 2022లో గెలిచిన టైటిల్‌ను నిలబెట్టుకుంటున్న దక్షిణ కొరియా ఆటగాడు డైన్ సన్ 51వ నిమిషంలో తమ ఏకైక గోల్‌ను సాధించాడు.హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ఈ టోర్నమెంట్‌ను అజేయ రికార్డుతో ముగించింది. ఐదు విజయాలు, ఒక డ్రా చేసుకుంది. జట్టు తమ మూడు పూల్ మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. సూపర్ 4లో జరిగిన చివరి మ్యాచ్‌లో చైనాను 7-0 తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్, మరో సూపర్ 4 థ్రిల్లర్‌లో మలేషియాను 4-3 తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, మూడవ స్థానం కోసం జరిగిన ప్లే-ఆఫ్ మ్యాచ్‌లో మలేషియా 4-3 తేడాతో చైనాను ఓడించగా, జపాన్ 6-1 తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకుంది.

టోర్నమెంట్ అంతటా భారతదేశం నిలకడగా ఆడింది, వారు సూపర్ 4లో ఏడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కొరియా నాలుగు పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది. ఇక భారత్‌కు ఇది నాల్గో ఆసియా కప్ టైటిల్, గతంలో 2003, 2007,2017లో టోర్నమెంట్ గెలిచింది.



# ఛాంపియన్ సబలెంక

- టైటిల్ నిలుపుకున్న బెలారస్ స్టార్
- ఫైనల్లో ఆమందకు భంగపాటు
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

**న్యూయార్క్ :** ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో పరాజయం. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోనూ ఓటమి. వింబుల్డన్‌లో సెమీస్‌లోనే చుక్కెదురు. అయినా, అరినా సబలెంక (బెలారస్) పట్టు వదల్లేదు. యుఎస్ ఓపెన్‌లో రెట్టించిన పట్టుదలతో బరిలోకి దిగింది. న్యూయార్క్‌లో ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ ఆమంద అనిషిమోవపై 6-3, 7-6(7-3)తో సబలెంక సూపర్ విజయం సాధించింది. 2014 తర్వాత మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగి టైటిల్ నిలుపుకున్న క్రీడాకారిణిగా సబలెంక నిలిచింది. వింబుల్డన్ ఫైనల్లో 0-6, 0-6తో స్వైటెక్ చేతిలో భంగపడిన ఆమంద అనిషిమోవ.. సొంతగడ్డపై గట్టి పోటీనిచ్చింది. వరల్డ్ నం.1 సబలెంకకు అంత సులువుగా టైటిల్‌ను వదులుకోలేదు. గంటన్నరకు పైగా సాగిన టైటిల్ పోరులో అనిషిమోవ 4 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించింది. సబలెంక ఓ ఏస్‌తో సరిపెట్టినా.. ఆమంద సర్వ్‌ను ఐదు సార్లు బ్రేక్ విజేతగా నిలిచింది. ఆమంద 22 విన్నర్లు కొట్టగా.. సబలెంక 13 విన్నర్లే కొట్టింది. పాయింట్ల పరంగా 76-59తో సబలెంక పైచేయి సాధించింది. సబలెంక 15 అనవసర తప్పిదాలు చేయగా.. ఆమంద 29 అనవసర తప్పిదాలతో టైటిల్‌ను చేజార్చుకుంది.

సబలెంక బలమైన సర్వ్, ఫోర్‌హ్యాండ్ ర్యాలీలను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఆమంద.. తొలి సెట్లో మూడు సార్లు సర్వ్‌ను కోల్పోవటం దెబ్బతీసింది. రెండో సెట్లో 5-4తో మ్యాచ్ పాయింట్ ముంగిట నిలిచిన సబలెంకను నిలువరించిన ఆమంద.. ఆ సెట్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లింది. టైబ్రేకర్‌లో సబలెంక ఒత్తిడిలో అద్భుతంగా రాణించింది.

టైబ్రేకర్‌ను తప్పక నెగ్గాల్సిన ఆమంద ఒత్తిడికి తట్టుకుని నిలువలేదు. ఫలితంగా వరుస సెట్లలో లాంఛనం ముగించిన సబలెంక మహిళల సింగిల్స్ చాంపియన్‌గా నిలిచింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో ఆరో సీడ్ నీల్, జో ద్వయం, మహిళల డబుల్స్‌లో మూడో సీడ్ ఎరిన్, గాబ్రియెల జోడీలు విజేతలుగా నిలిచారు.

### హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై అవగాహన కోసం

# మారథాన్ రెడ్ రన్ నిర్వహణ

**పుట్టపర్తి – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నిమిత్తం మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ ఐఏఎస్ అనుమతితో సత్యసాయి జిల్లాలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన 5 కిలో మీటర్ల మారథాన్ రెడ్ రన్ కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ డీ ఈ రమేష్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కాలేజి యువతలో హెచ్.ఐ.వి., సుఖ వ్యాధులు, కౌమార ఆరోగ్యం, డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ లోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఈ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మారథాన్ పరుగు పందెంలో విజేతలకు మున్సిపల్ చైర్మన్ రమేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సునీల్, జిల్లా స్పోర్ట్స్ డెవలప్ మెంట్ అధికారి ఉదయ భాస్కర్ ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ రమేష్ మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి. పట్ల అవగాహనతో మెలగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లతో జీవించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువతే దేశానికి వెన్నెముక లాంటివారని, యువత క్రమశిక్షణ కలిగి ఉండి, సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ హెచ్.ఐ.వి. సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కలిగి ఉండి, యువత హెచ్.ఐ.వి. నియంత్రణకు పాటుపడాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సునీల్ మాట్లాడుతూ అరక్షిత లైంగిక సంపర్కాల ద్వారానే ఎక్కువ మంది హెచ్.ఐ.వి. కి గురి అవుతున్నారని, అందువల్ల హెచ్.ఐ.వి. సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కలిగి ఉండి, నివారణోపాయాలు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో వివిధ రకాల ప్రచార కార్యక్రమాల నిర్వహణ వల్ల, హెచ్.ఐ.వి. నివారణలో ప్రగతి సాధించినప్పటికీ, యువత హెచ్.ఐ.వి.కి గురవుతుండటం ఆందోళన కలిగిస్తోందని అందువల్ల యువతలో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ డెవలప్ మెంట్






అధికారి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. నియంత్రణలో యువత పాత్ర కీలకమని, భవిష్యత్తులో ఎవరూ హెచ్.ఐ.వి. కి గురి కాకూడదు అనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత బాధ్యతాయుతంగా మెలగాలని తెలిపారు. యువత స్పష్టమైన లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని కోరారు. మారథాన్ 5 కిలోమీటర్ల పరుగు పందెం కార్యక్రమాన్ని స్పోర్ట్స్ అకాడమీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా సెక్రటరీ రామకృష్ణ, మదర్ థెరీసా మున్సిపల్ హైస్కూల్ లోకనాథ్ , ఇతర పి ఈ టి ల వి సమన్వయంతో నిర్వహించటం జరిగింది. మారథాన్ విజేతలైన విద్యార్థులకు ప్రథమ బహుమతి 10,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,000 రూపాయల చొప్పున విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని తిరిగి వచ్చిన తరువాత అందచేయటం జరుగుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలకు వీరిని ప్రభుత్వ ఖర్చులతో పంపడం జరుగుతుందని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూపర్వైజర్ జి.వి.రమణ, చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి, ఎంఎస్పిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఈ వి రమణ, చైతన్య సంస్థ ప్రాజెక్టు మేనేజరు తిప్పే స్వామి, నవీన్ జిల్లాలోని ప్రాజెక్టు మేనేజర్లు అశ్వర్థ నారాయణ, ఆంజనేయులు, నవీన్, సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా డి ఆర్ పి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మారథాన్ విజేతల వివరాలు:** పురుషుల విభాగం లో డిగ్రీ కళాశాలలో బి.కాం. రెండవ సంవత్సరం చదువుతున్న జి. శ్రీనివాస బాబు మొదటి స్థానం, మంగళకర డిగ్రీ కళాశాల, పుట్టపర్తిలో బి.కాం. రెండవ సంవత్సరం చదువుతున్న కె. జయచంద్ర రెండవ స్థానంలో నిలచారు. మహిళా విభాగంలో ఎన్ ఎస్ పి ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బి.కాం కంప్యూటర్స్ మూడవ సంవత్సరం చదువుతున్న బి. రాధిక మొదటి స్థానం, అదే కళాశాలలో బి.కాం కంప్యూటర్స్ రెండవ సంవత్సరం చదువుతున్న యు. పల్లవి రెండవ స్థానం సాధించారు.



## ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**గాండ్లపెంట–సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ మహేశ్వర మారుతి ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమము ఏర్పాటుచేసి ప్రమాద లాక్షణాలు గల గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం మరియు భద్రతను నిర్ధారించడానికి ప్రత్యేక శ్రద్ధ,జాగ్రత్త అవసరం గర్భిణీ స్త్రీలు,వారి కుటుంబాలకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందని, ప్రసవానికి ముందు సందర్శనల సమ యంలో సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం. అన్ని డయాగ్నస్టిక్ సేవలు, క్లినికల్ పరిస్థితుల కోసం స్క్రీనింగ్,రక్తహీనత, గర్భధారణ ప్రేరిత రక్తపోటు, గర్భధారణ మధుమేహం మొదలైన ఏదైనా క్లినికల్ పరిస్థితికి తగిన నిర్వహణ,తగిన కౌన్సెలింగ్ సేవలు , అందించిన సేవలకు సంబంధించిన సరైన డాక్యుమెంటేషన్, ప్రసవానికి ముందు సందర్శనలు తప్పిపోయిన గర్భిణీ స్త్రీలకు అదనపు సేవా అవకాశం, ప్రసూతి/వైద్య చరిత్ర, ప్రస్తుత క్లినికల్ పరిస్థితుల ఆధారంగా అధిక–ప్రమాదకర గర్భాలను గుర్తించడం, వరుస జాబితా చేయడం,ప్రతి గర్భిణీ స్త్రీకి, ముఖ్యంగా ఏదైనా ప్రమాద కారకం లేదా కోమోర్బిడ్ పరిస్థితితో గుర్తించబడిన వారికి తగిన జనన ప్రణాళిక మరియు సంక్లిష్టత సంసిద్ధత,పోషకాహార లోపం ఉన్న మహిళలకు ముందస్తు నిర్ధారణ, తగినంత , సముచిత నిర్వహణపై ప్రత్యేక దృష్టి, కౌమారదశ , ప్రారంభ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఎందుకంటే ఈ గర్భాలకు అదనపు, ప్రత్యేక సంరక్షణ అవసరం అని తెలియపరచి అవసరమైన పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సీఎంను కలిసిన జలదంకి మదన్ మోహన్ రెడ్డి

**నాయుడుపేట –సూర్య వాస్తం, సెప్టెంబర్ 09:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాడేపల్లి లోని వై. ఎస్.జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయ నను జలదంకి మదన్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మదన్ మోహన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అభివృద్ధికి సహకరించాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని మదన్ మోహన్ రెడ్డి కోరారు.



# ఎరువులు బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలి

**- ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన**
**-మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్**

**నాయుడుపేట –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 09:** రైతుల వెన్నెముక విరిచేలా అక్రమంగా ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిపోవాడాన్ని నియంత్రించాలని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కెలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సూళ్లూరుపేట పట్టణంలో అన్నదాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి ఎరువులను రైతులకు సరఫరా చేయాలని కోరుతూ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతుల పక్షాన పోరాటం చేస్తున్న కార్యక్రమాన్ని



కోటమి ప్రభుత్వం పోలీసులు ద్వారా అడ్డుకోవడం విచారకరమన్నారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఇన్పుట్ సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,కల్లకూరు ఎంపీపీ శేఖర్ రెడ్డి, ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి,నాయుడుపేట పట్టణ వైసీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,తడ మండల వైసీపీ అధ్యక్షులు ఆర్ముగం,సూళ్లూరుపేట పట్టణ వైసీపీ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి,పెళ్లకూరు మండల వైసిపి అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం,దొరవారిసత్రం మండల వైసీపీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు పద్మా మిల్టన్, వైసీపీ సీనియర్ నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి,దేశిరెడ్డి మధుసూధన్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సులూ రుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, వైసిపి నియోజకవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రైతన్నకు బాసటగా వైసీపీ పోరుబాట దిగ్విజయం



**పత్తికొండ టౌన్ –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం చేతకాని సీఎం డౌన్ డౌన్ అంటూ పత్తికొండ మార్మోగింది. వైయస్సార్సీపి పిలుపు మేరకు అన్నదాత పోరులో పాల్పంచు కునేందుకు రైతులు ఉప్పెనలా వచ్చారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో రైతులు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ హోరెత్తించారు. పట్టణంలో ర్యాలీ చేసేందుకు పోలీసులు అనుమతి నిరాకరిం చడంతో ఆర్డీవో కార్యాలయం వద్దకు రైతులు, నేతలు చేరుకుని ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. గిట్టుబాటు ధర లేక అప్పులు తీర్చే దారి కనిపించక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటే వారిపైనే కేసులు పెట్టడం రాక్షసత్వం కాదా అని ప్రశ్నించారు. గత జగనన్న పాలనలో ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి ఆందోళన చేసిన సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రైతులు తమకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులకు విన్నవించు కునేందుకు వస్తే పోలీసులు డ్రోన్లు ఉపయోగించి కేసులు పెడతామని భయపెడుతున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు ఆరోపించారు. ఎవరెన్ని ఆంక్షలు విధించినా కేసులు పెట్టినా రైతుల పక్షాల నిలబడి పోరాడేందుకు జగనన్న ఆధ్వర్యంలో మేము సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన సినిమాకు టికెట్ ధర పెంచి నిర్మాతలకు లాభం చేకూర్చడం తెలుసుగాని, రాష్ట్రంలోని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తెలియదా అని ప్రశ్నించారు. రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం బాగుంటుంది అని భావించి పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికళ,మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ,ఎంపీపీ నారాయణ దాస్, పత్తికొండ,ఆలూరు నియోజవర్గంలోని రైతులు, రాష్ట్ర కమిటీ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా కమిటీ నాయకులు, మండల కన్వీనర్లు, మండలం నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### భారత ప్రధాని నరేంద్ర మోడీకి

## మైనార్టీ మోర్చ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**కదిరి– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 9:** కదిరి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్‌లో మంగళవారం సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన వస్తువులపై పన్ను రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు తలుపులు గంగాధర్ , బిజెపి నాయకులు తేపల్లె రామకృష్ణ , మైనార్టీ మొత్తం రాష్ట్ర



కార్యదర్శి సాదిక్ భాషా , కదిరి గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డు మెంబర్ సామాల కేశవ రెడ్డి , బిజెపి నాయకులు కడపల సోమశేఖర్ రెడ్డి , కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ , బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు మైనుద్దీన్ ,మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ షేక్ సమీవుల్లా , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ , జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ ,జిల్లా కార్యదర్శి అశోక్ బాబు , మాజీ పట్టణ అధ్యక్షుడు కొత్త రమేష్ బాబు మరియు కదిరి పట్టణ గాంధీ నగర్ కు సంబంధించిన ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )